ఆదివారం 19 - 1 -2025 ఆంధ్రప్రభ

# విద్యారంగంలో పరస్పర సహకారం

- పరిశోధనల్లో ఉమ్మడి కార్యాచరణ
- టీజీ ఉన్నత విద్యామండలి చైర్మన్‌తో ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తి భేటీ



హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో: విద్యా రంగంలో కలిసి పనిచేయాలని తెలుగు రాష్ట్రాల ఉన్నత విద్యా మండళ్ల అధ్యక్షులు ఒక నిర్ణయానికి వచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు ఆచార్య మధుమూర్తి శనివారం తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయానికి వచ్చారు. తెలంగాణ మండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఇరు రాష్ట్రాల్లో విద్యా రంగంలో నెలకొన్న పరిణామాలను, ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటన, ప్రవేశాల ప్రక్రియకు సంబంధించి ఇరువురూ సుదీర్ఘంగా చర్చించారు. విద్యారంగంలో ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఇరు రాష్ట్రాలు తీసుకుంటున్న చర్యలను ఒకటినొకరు పంచుకున్నారు. ఉన్నత విద్యలో పెద్ద ఎత్తున మార్పులు చోటు చేసుకుంటున్న తరుణంలో ఉభయ రాష్ట్రాలు సంయుక్తంగా ప్రణాళికలు రూపొందించుకుంటే బాగుంటుందన్న అభిప్రాయాన్ని ఇద్దరు అధ్యక్షులు వ్యక్తం చేసినట్టు సమాచారం. విదేశీ విశ్వవిద్యాలయాలు, ప్రయివేట్, డీమ్డ్ విశ్వ విద్యాలయాల పనితీరు, అవలంబిస్తున్న విధానాలపై చర్చించారు. తెలంగాణాలో ఒకటి రెండు మినహా అన్ని విశ్వ విద్యాలయాలకు ప్రభుత్వం ఉపకులపతులను నియమించిందని, త్వరలోనే పాలకమండలి సభ్యుల నియామకాలను ప్రభుత్వం పూర్తి చేసే పనిలో నిమగ్నమైందని తెలంగాణ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు బాలకిష్టారెడ్డి చెప్పారు. ఇందుకు స్పందించిన ఏపీ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు మధుమూర్తి తమ రాష్ట్రంలో 17 విశ్వ విద్యాలయాల ఉపకులపతుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించిందని, సెర్చ్ కమిటీల ఎంపిక ప్రక్రియను పూర్తి చేశామని చెప్పారు. పరిశోధనలకు సంబంధించి ఉమ్మడి కార్యాచరణ రూపొందించాలన్న నిర్ణయానికి వచ్చారు.

SUNDAY 19 JANUARY 2025 | THE HANS INDIA | HYDERABAD

# TGCHE, APSCHE EXPLORE COLLABORATIONS

- Move to strengthen academic and institutional collaborations

HANS NEWS SERVICE
HYDERABAD

THE chairmen of the two Telugu States, Telangana and Andhra Pradesh, Higher Education councils met on Saturday to discuss institutional collaboration.

According to the Telangana Council of Higher Education (TGCHE), Prof V Balakista Reddy, Chairman of the TGCHE, and Prof K. Madhu Murthy, Chairman of the Andhra Pradesh State Council of Higher Education (APSCHE), have met in the TGCHE office to discuss ways to strengthen academic and institutional collaboration.

The meeting took place in a friendly and constructive atmosphere, focusing on exploring avenues for mutual cooperation in higher education. Discussions centered around promoting academic excellence, fostering innovation in education, and identifying opportunities for joint initiatives that would benefit students and faculty in both states.

Both the Council heads emphasised the significance of collaborative efforts to enhance the quality of education, research, and skill development in the region. The exchange of ideas and experiences aimed to establish a foundation for sustainable partnerships between the councils.

This meeting marks a pivotal moment in building stronger ties between Andhra Pradesh and Telangana in the pursuit of educational advancements.

THE HINDU
Hyderabad

4

# Andhra, TG discuss joint initiatives in education

**The Hindu Bureau**
HYDERABAD

Heads of the councils of higher education in Telangana and A.P. met here on Saturday to discuss measures to strengthen academic and institutional collaboration.

A.P. State Council of Higher Education chairman K. Madhu Murthy called on his Telangana counterpart V. Balakista Reddy at the latter's office. The two discussed matters on promoting academic excellence, fostering innovation in education and identifying opportunities for joint initiatives that would benefit students and the faculty in both the states, according to a press release.

Mr. Balakista Reddy and Mr. Madhu Murthy emphasised the importance of collaborative efforts in enhancing the quality of education, research and skill development in the region. The exchange of ideas and experiences aimed at laying the foundation for sustainable partnerships between the councils.

The meeting marks a pivotal moment in forging stronger ties between Andhra Pradesh and Telangana, the release said.

ఈనాడు
epaper.eenadu.net

# కొత్తగా బీఏ డిఫెన్స్, సెక్యూరిటీ స్టడీస్ కోర్సు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో వచ్చే విద్యాసంవత్సరం(2025-26) నుంచి బీఏలో డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ అనే కొత్త కోర్సును ప్రవేశపెడుతున్నట్లు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. సిలబస్ రూపొందిస్తున్నామని, తర్వాత కళాశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తామని చెప్పారు. రక్షణరంగంలో పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు ఉన్నందున ఆ కోర్సును ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు.

Date : 21/01/2025 EditionName : GREATER HYDERABAD PageNo :

ఆంధ్రజ్యోతి బుధవారం 22 జనవరి 2025

# విశ్వవిద్యాలయాలు కేంద్రం గుప్పిట్లోకి!

## యూజీసీ ముసాయిదా అభ్యంతరకరం

- రాష్ట్రాల హక్కులను హరించడమే
- కేంద్రానికి లేఖ రాయనున్న ప్రభుత్వం
- వీసీల నియామకాల్లో పాత్రే ఉండదు
- ప్రొఫెసర్ల నియామకాల్లో మార్పులు
- ముసాయిదాపై ముఖ్యమంత్రికి నివేదిక



హైదరాబాద్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయాల్లో సంస్కరణల కోసం 'యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)' రూపొందించిన ముసాయిదాను వ్యతిరేకించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ముసాయిదా అమల్లోకి వస్తే విశ్వవిద్యాలయాలు కేంద్రం గుప్పిట్లోకి వెళతాయని ఆందోళన చెందుతోంది. ఇది తీవ్ర అభ్యంతరకరంగా ఉందంటూ కేంద్రానికి లేఖ రాయనుంది. రాష్ట్రాల హక్కులను హరించడానికే కేంద్రం ప్రభుత్వం ఈ ముసాయిదా రూపొందించినట్లుగా ఉందని ఆరోపిస్తోంది. యూజీసీ తాజాగా రూపొందించిన ముసాయిదాపై అభిప్రాయాలను తెలియజేయాలంటూ పబ్లిక్ డొమైన్‌లో ఉంచింది. ఇప్పటికే కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా దీన్ని వ్యతిరేకించాలని

మిగతా 14వ పేజీలో...

# విశ్వవిద్యాలయాలు కేంద్రం గుప్పిట్లోకి!

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయించింది. యూజీసీ ప్రతిపాదించిన ముసాయిదా అమల్లోకి వస్తే.. వర్సిటీల్లో చాలా మార్పులు వస్తాయి. ముఖ్యంగా ఉపకులపతు(వీసీ)ల నియామకాల్లో రాష్ట్రాలకు ఎలాంటి అధికారం ఉండదు. ప్రస్తుత విధానం ప్రకారం.. వీసీల నియామకాలకు తొలుత ప్రభుత్వం నుంచి ఒకరు, యూనివర్సిటీ నుంచి ఒకరు, యూజీసీ నుంచి మరొకరు సభ్యులుగా సెర్చ్ కమిటీలు ఏర్పాటు చేస్తారు. సెర్చ్ కమిటీ వీసీ పోస్టుల కోసం ఐదుగురి పేర్లతో జాబితాను ప్రభుత్వానికి పంపిస్తుంది. వాటిని పరిశీలించిన తర్వాత ప్రభుత్వం గవర్నర్ ఆమోదానికి పంపిస్తుంది. గవర్నర్ ఆమోదం తర్వాత వీసీని నియమిస్తూ నోటిఫికేషన్ జారీ చేస్తారు. కానీ, తాజా ముసాయిదా ప్రకారం.. వీసీల నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పాత్ర ఉండదు. సెర్చ్ కమిటీల్లో యూజీసీ నుంచి ఒకరు, వర్సిటీ నుంచి ఒకరు, గవర్నర్ సూచించే మరో వ్యక్తి ఉంటారు. కమిటీ తన ప్రతిపాదనలను నేరుగా గవర్నర్‌కు పంపిస్తే, గవర్నర్ వీసీని ఎంపిక చేస్తారు. ఇక వీసీలుగా ఎవరిని నియమించాలనే విషయంలోనూ యూజీసీ మార్పులు చేయాలని నిర్ణయించింది. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం.. వీసీ పోస్టుకు అర్హత సాధించాలంటే కనీసం 10 ఏళ్ల పాటు ప్రొఫెసర్‌గా పనిచేసిన అనుభవం ఉండాలి. కానీ, ముసాయిదాలో దీన్ని తొలగించారు. వీసీ పోస్టు కోసం పారిశ్రామికవేత్తలతో పాటు మేధావులు, పరిశోధనా ప్రతినిధులు, పాలనా అనుభవం ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. అంటే వర్సిటీల్లో పనిచేయనివారు, ప్రొఫెసర్లు కానివారు ఎవరైనా వీసీలుగా ఎంపికయ్యే అవకాశం ఉంటుంది.

### ప్రొఫెసర్ల నియామకాల్లోనూ..

ముసాయిదాలో మరో ప్రధాన అంశం.. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల నియామకాల్లో మార్పులు. ప్రస్తుతం ఈ పోస్టులకు అర్హత సాధించాలంటే ఒకే సబ్జెక్టులో పీజీ, పీహెచ్‌డీ చేసి ఉండాలి. తాజా ముసాయిదా ప్రకారం.. గ్రాడ్యుయేషన్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, పీహెచ్‌డీ చేసిన సబ్జెక్టుతో ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాధించే అవకాశం ఉంది. అలాగే కాంట్రాక్టు పద్ధతిలో బోధన సిబ్బందిని గరిష్ఠంగా ఆరు నెలల కంటే ఎక్కువ కాలం నియమించకూడదని పేర్కొన్నారు. యూజీసీ ముసాయిదాను విద్యావేత్తలు వ్యతిరేకిస్తున్నారు. వర్సిటీలను తమ అధీనంలోకి తీసుకొనే దిశగా కేంద్రం అడుగులు వేస్తోందని ఆరోపిస్తున్నారు.

### రాష్ట్రాల హక్కులను హరించడమే..

రాష్ట్రాల హక్కులను హరించడానికే యూజీసీ ఈ ముసాయిదాను రూపొందించింది. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలి. ఈ ముసాయిదాపై అధ్యయనం చేస్తున్నాం. దీనిపై ప్రత్యేక నివేదికను ముఖ్యమంత్రికి అందజేస్తాం. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది.

- బాలకిష్టారెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్

### ఇది రాజ్యాంగ విరుద్ధం

యూజీసీ చేయాలనుకుంటున్న మార్పులు రాజ్యాంగ విరుద్ధమైనవి. వర్సిటీలను పూర్తి స్థాయిలో తమ చేతుల్లోకి తీసుకోవడానికి కేంద్రం చేస్తున్న ప్రయత్నంగా నిర్ణయం ఉంది. వర్సిటీలపై రాష్ట్రాలకే నియంత్రణ ఉండాలి. కేంద్రం, యూజీసీ తమ అభిప్రాయాలను రుద్దాలని చూస్తున్నాయి. దీన్ని వ్యతిరేకించాలి

- ప్రొఫెసర్ లింబాద్రి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మాజీ ఛైర్మన్

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • బుధవారం 22 జనవరి 2025

# వర్సిటీల అవసరాలపై ప్రభుత్వానికి నివేదిక!

హైదరాబాద్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని యూనివర్సిటీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కానికి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా.. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి.. ఆయా వర్సిటీల వీసీలు, అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్సిటీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వారు చర్చించారు. వర్సిటీల్లో ఖాళీగా ఉన్న సుమారు 2,060 ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే వర్సిటీలకు నిధుల విడుదలలో సమస్యలు ఉండడంతో నిధులను అందుబాటులోకి తేవాలని ప్రతిపాదించారు. ఈ మేరకు నివేదిక రూపొందించాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రిని కలిసి ఆ నివేదిక అందించాలని భావిస్తున్నారు.

సాక్షి
ఆదివారం । 26 । జనవరి । 2025

# ఆధునిక సాంకేతికతకే ప్రాధాన్యం


సదస్సులో మాట్లాడుతున్న బాలకిష్టారెడ్డి

కాచిగూడ: సమాచార మార్పిడిసహా అన్ని రంగాల్లోనూ ఆధునిక సాంకేతికతకే అత్యంత ప్రాధాన్యం లభిస్తోందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి అన్నారు. శనివారం బర్కత్‌పురలోని తెలంగాణ యువతి మండలి, ఎ.శ్యామలాదేవి మహిళా డిగ్రీ కళాశాలలో 'డేటాబేస్‌లను అనుబంధించడంలో ఇన్నోవేటివ్ టెక్నిక్స్-అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్‌లు'అనే అంశంపై ఏర్పాటు చేసిన జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ దేశ జనాభాలో 65 శాతం మంది 30 ఏళ్ల లోపు ఉన్నారని, ఇలాంటి యువతతో కూడిన దేశానికి గుణాత్మక విద్యను అందించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలు చేస్తేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని సూచించారు. ప్రపంచంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఎంతో ప్రాముఖ్యం సంతరించుకుందన్నారు. మనిషి ఆలోచించే ప్రతి అంశాన్ని టెక్నాలజీగా మార్చవచ్చన్నారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా సాంకేతిక విద్యాబోధన ఉండాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ యువతి మండలి అధ్యక్షురాలు ఆర్.పద్మజ మల్లికార్జున్, కార్యదర్శి నివేదిత కుమార్, కరస్పాండెంట్ డాక్టర్ డి.వసుంధర, ప్రిన్సిపాల్ బి.లావణ్య కుమారి, డాక్టర్ ఎన్.సిహెచ్.భట్టాచార్యులు, డాక్టర్ అమర్‌నాథ్ దేశిక్, డాక్టర్ జె.అచ్యుతదేవి పాల్గొన్నారు.

నవతెలంగాణ సోమవారం 27 జనవరి 2025

# లయోలా అకాడమీలో ఘనంగా ముగిసిన 9 వ స్నాతకోత్సవం




**నవతెలంగాణ-సిటీబ్యూరో**

లయోలా అకాడమీలో 9వ స్నాతకోత్సవం జనవరి 25 న అకాడమీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మెన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, గౌరవ అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, ప్రొఫెసర్ కె. శశికాంత్ హాజరయ్యా రు. ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రతినిధులు అతిథులను ఎన్.సి.సి. విద్యార్థుల గౌరవవందనం, పూర్ణ కుంభంతో స్నాతకోత్సవ ప్రాంగణానికి స్వాగతం పలికారు. కార్యక్రమం ప్రార్ధనాగీతం, అతిథుల జ్యోతి ప్రజ్వలన మరియు కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ డా. ఎ. ఫ్రాన్సిస్ జేవియర్ స్వాగత ఉపన్యా సంతో ప్రారంభించారు. ప్రిన్సిపల్ ఫాదర్ డా. ఎన్. బి. బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఆయారంగా లలో అభివృద్ధి చెంది బావితరాలకు ఆదర్శంగా నిలవాలని అభిలషించారు. [illegible] ఖ్య అతిథి ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి మాట్లాడు తూ విద్యార్థులు తమ జీవితంలో క్రమశిక్షణతో మెలగాల ని, ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంచుకుంటూ విద్యార్థులు జీవితంలో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని. తద్వారా తల్లిదండ్రులకే కాక దేశానికి కూడా గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. గౌరవ అతిథి ప్రొఫెసర్ కె. శశికాంత్ మాట్లాడుతూ లయోలా అకాడమీ తమ విద్యార్థులకు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఉన్నత విద్యను అందిస్తుందని దీని ద్వారా ఇతర కళాశాలలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయా విభాగాలకు చెందిన 33 మందికి విద్యారులకు గోల్డ్ మెడల్స్, 987 మంది డిగ్రీ, 180 మంది పిజి విద్యార్థులకు ఈ స్నాతకోత్సవంలో డిగ్రీలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఫాదర్ డా. తోమాస్, వైస్ ప్రిన్సిపల్స్ ఫాదర్ డా. ఎ.ఎమ్. జోసెఫ్, ఫాదర్ అరుల్ జోతి, ఫాదర్ అంతోని ప్రభు, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ పి.సుధాకర్, శిరీష, స్టూడెంట్ కౌన్సిల్ ఇంచార్జ్ సరస్ చంద్ర,అకాడమీ డీన్స్, హెచ్‌వోడిల అధ్యాపకులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# Republic Day celebrated at TGCHE

HANS NEWS SERVICE
HYDERABAD

THE 76th Republic Day was celebrated at the Telangana State Council of Higher Education (TGCHE), and Chairman, Professor V Balakista Reddy, unfurled the national flag at the Council office. The event was celebrated with great enthusiasm and was attended by Vice-Chairmen Professor Etikaala Purushotham and Professor SK Mohammed. Also present were the Secretary of TGCHE, Professor Sriram Venkatesh, Joint Secretary CS Prakash, members of the Telangana State Council of Higher Education, and the Telangana Fee Regulatory Committee.

Speaking at the event, Professor V Balakista Reddy remarked that the Chief Minister envisions Telangana as a leader in education in India. In pursuit of this vision, institutions such as the Skill University and the Sports University have been established, paving the way for transformative changes in the education sector.

He also highlighted the state government's initiatives aimed at prioritising the aspirations of the youth and creating employment opportunities. The Chairman emphasised the importance of commemorating those who dedicated their lives to the freedom struggle and honouring the sacrifices of the martyrs. He urged everyone to uphold the spirit of unity and harmony in the country. Additionally, he reiterated the active role played by the Telangana State Council of Higher Education in the advancement of higher education in the state. He encouraged all members of the Council to continue contributing diligently and meaningfully in their respective capacities to the academic and developmental progress of both the state and the nation.

ఆంధ్రజ్యోతి

హైదరాబాద్ • సోమవారం 27 జనవరి 2025

**వీసీలను కేంద్రం నియమిస్తానంటే ఊరుకోం**

**తెలంగాణ సమాజంపై అవగాహన కలిగిన ప్రొఫెసర్లను వీసీలుగా నియమించాం**

**రాష్ట్రంలో మరో పదేళ్లు కాంగ్రెస్‌దే అధికారం**

**పద్మ అవార్డుల్లో తెలంగాణపై కేంద్రం వివక్ష**

**ప్రధానికి లేఖ రాస్తా: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**డా.బీఆర్ అంబేడ్కర్ వర్సిటీలో 15 అడుగుల అంబేడ్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ**

**వర్సిటీలో నాలుగు భవనాలకు శంకుస్థాపన**

హైదరాబాద్ సిటీ, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): యూజీసీ నిబంధనల పేరుతో రాష్ట్రాల్లోని యూనివర్సిటీలపై కేంద్రం పెత్తనం చేస్తానంటే చూస్తూ ఊరుకోబోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రాల పరిధిలో జరిగే వైస్‌చాన్స్‌లర్ల నియామకాన్ని యూజీసీ ద్వారా కేంద్రం చేపట్టే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. దీనికి సంబంధించిన ముసాయిదాను రాష్ట్రాలకు పంపిందని, తాము దీనిని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. యూజీసీ కొత్త నిబంధనలు రాజ్యాంగంపై దాడి వంటివేనని, రాష్ట్రాలపై కేంద్రం దండయాత్ర చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి విధానాలతో రాజ్యాంగం మనుగడ సాగిస్తుందా? అని ప్రశ్నించారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగంలోనే అధికార విభజన ఉందని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలను అడ్డుకునేందుకు ప్రొఫెసర్లు, విద్యావేత్తలు అవసరమైతే నిరసన కార్యక్రమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 15 అడుగుల అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. విశ్వవిద్యాలయ ఆవరణలో నాలుగు భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. యూనివర్సిటీలపై రాష్ట్రానికి ఉండే హక్కును కేంద్రం ఎలా తీసుకుంటుందని ప్రశ్నించారు. ఈ కుట్రలను ఎలాగైనా అడ్డుకుంటామని ప్రకటించారు. యూజీసీ నిబంధనలపై

మిగతా 11వ పేజీలో...

# వర్సిటీలపై కేంద్రం పెత్తనం సహించం

(మొదటిపేజీ తరువాయి)

తమిళనాడు, కేరళ, ఏపీ సీఎంలతో మాట్లాడుతానన్నారు. కేంద్రం చేస్తున్న మార్పులను మేధావులు, విద్యావేత్తలు క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. త్వరలో అన్ని విశ్వవిద్యాలయాల్లోని ఖాళీలను భర్తీ చేయడానికి విదివిధానాలు రూపొందిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సీనియర్ ప్రొఫెసర్ల సేవలను ఉపయోగించుకునేలా వారి పదవీ విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచే ప్ర తిపాదనను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. వర్సిటీలకు వీసీలుగా తెలంగాణ సమాజంపై అవగాహన ఉన్నవారిని, సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని నియమించామన్నారు. అంబేడ్కర్ విశ్వవిద్యాలయం విద్యార్థులకూ ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తామని ప్రకటించారు. లక్ష మంది దళిత, పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమం అమలు అంశాన్ని పరిశీలిస్తామన్నారు. రంగుల గోడలు, అద్దాల మేడలు అభివృద్ధి కాదని, అంబేడ్కర్ చెప్పిన విధంగా సామాజిక స్ఫూర్తితో ప్రభుత్వ పథకాలు, సేవలను చిట్టచివరి వ్యక్తికి అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలో మరో పదేళ్లు కాంగ్రె స్ ప్రభుత్వమే ఉంటుందని, ప్రజలు తమకు అవకాశమిస్తారన్నారు. అన్ని వర్సిటీల వీసీలు పదేళ్ల ప్రణాళికలతో ముందుకు రావాల్సిందిగా కోరినట్లు తెలిపారు. 20ఏళ్లుగా ప్రభుత్వ విద్యాసంస్థలు నిర్లక్ష్యానికి గురయ్యాయని పేర్కొన్నారు. పద్మ అవార్డుల విషయంలో తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిందని సీఎం రేవంత్ ఆరోపించారు. పక్క రాష్ట్రం ఏపీకి ఐదు అవార్డులు ఇచ్చినప్పుడు.. తెలంగాణకు నాలుగైనా ఇస్తే బాగుండేదన్నారు. ఈ వివక్షపై త్వరలో ప్రధానమంత్రికి లేఖ రాస్తామన్నారు. మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ఇవ్వడాన్ని తమ ప్రభుత్వం స్వాగతిస్తోందని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్నత విద్య వ్యాప్తికి తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అంబేడ్కర్ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, సీఎస్ శాంతికుమారి, ఉన్నత విద్య కార్యదర్శి యోగితా రాణా, తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రభాత
వెలుగు
సోమవారం | హైదరాబాద్
27.01.2025
www.v6velugu.com

# వర్సిటీలపై కేంద్రం పెత్తనాన్ని సహించం

## యూజీసీ నిబంధనల మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాల్సిందే: సీఎం రేవంత్

**హైదరాబాద్, వెలుగు:**

రాష్ట్రాల పరిధిలో ఉండే యూనివర్సిటీలపై పెత్తనం చెలాయించాలని కేంద్రం చేస్తున్న ప్రయత్నాలపై చూస్తూ ఊరుకోబోమని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. యూజీసీ నిబంధనల మార్పు నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాల్సిందేనని అన్నారు. అలా చేయకపోతే అవసరమైతే నిరసనలకు వెనకాడబోమని తెలిపారు. ఈ విషయంలో తమిళనాడు, కర్నాటక, కేరళ, ఏపీ సీఎంలతో మాట్లాడాలని భావిస్తున్నట్టు చెప్పారు. వర్సిటీలపై ఆధిపత్యం చెలాయించాలనే ఆలోచన వెనుక ఒక పెద్ద కుట్ర ఉందని, ఆధిపత్యం కేంద్రం చేతుల్లోకి వెళ్తే కొంతమంది చేసే విష ప్రచారానికి వర్సిటీలు వేదికలు అవుతాయని తెలిపారు. ఇలాంటి చర్యలు కేంద్ర ప్రభుత్వానికి మంచిది కాదని, అనవసర వివాదాలకు దారితీస్తుందని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. దీంతోపాటు కొత్తగా నిర్మించనున్న 3 భవనాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. యూజీసీ నిబంధనలు మార్చాలనుకోవడం సాంస్కృతిక, రాజ్యాంగంపై దాడి చేయడమేనని పేర్కొన్నారు. ఈ విషయంలో మేధావులందరూ ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం, రాష్ట్రాల అధికారాల విషయంలో రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నప్పటికీ.. దాని స్ఫూర్తికి విరుద్ధంగా చేసే ప్రయత్నాలపై సమిష్టిగా కొట్లాడుతామని తెలిపారు. "ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కుట్రను మాపై దాడిగానే భావిస్తాం. ఆ ప్రతిపాదనను తక్షణం ఉపసంహరించుకోవాలి. ఒక్కొక్కటిగా ఇలా చేస్తూపోతే చివరకు స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, జిల్లా పరిషత్ లు కేవలం పన్నులు వసూలు చేసుకునే సంస్థలుగా మిగిలిపోతాయి" అని రేవంత్ రెడ్డి అన్నారు. హక్కులను వదులుకోవడానికి తాము సిద్ధంగా లేమని, రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలగకుండా మేధావులు ఆలోచన చేయాలని కోరారు.

- ఏపీ, తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాల సీఎంలతోనూ మాట్లాడుతా
- వర్సిటీలు కేంద్రం చేతుల్లోకి వెళ్తే విష ప్రచారానికి వేదికలుగా మారే కుట్ర
- ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సు 65 ఏండ్లకు పెంచే ఆలోచన ఉంది
- అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ అనంతరం సీఎం రేవంత్‌తో వీసీలు, ప్రొఫెసర్ల గ్రూప్ ఫొటో

**ఓపెన్ వర్సిటీ స్టూడెంట్స్‌కు ఫీజు రీయింబర్స్ మెంట్**

తెలంగాణ సమాజానికి చికిత్స అందించాల్సిన బాధ్యత యూనివర్సిటీ వీసీలపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొన్నేండ్లుగా విశ్వవిద్యాలయాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, సీఎంగా బాధ్యత తీసుకున్న మరుక్షణం మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోవడానికి తాను ఎంత ప్రాధాన్యత ఇచ్చానో.. యూనివర్సిటీల వీసీల నియామకానికి కూడా అంతే ప్రయారిటీ ఇచ్చినట్టు చెప్పారు. వర్సిటీ వీసీల నియామకంలో సామాజిక న్యాయం అనే కోణానికి కూడా ప్రాధాన్యతనిచ్చామని సీఎం స్పష్టం చేశారు. వందేండ్లు పూర్తి చేసుకున్న ఉస్మానియా వర్సిటీకి దాని చరిత్రలో ఏ రోజూ ఒక దళిత సామాజిక వర్గం నుంచి వచ్చిన వ్యక్తి వైస్ చాన్స్‌లర్‌గా నియమాకం కాలేదన్నారు. అయితే తమ ప్రభుత్వం ఆ సామాజిక వర్గం నుంచి విద్యావేత్తను వీసీగా నియమించిందని తెలిపారు. ఓపెన్ వర్సిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ విషయంలో సీఎస్ శాంతి కుమారి వివరాలు తెప్పించుకుని సానుకూల నిర్ణయం తీసుకుంటారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

**పద్మ అవార్డుల్లోనూ రాష్ట్రానికి అన్యాయం**

పద్మ అవార్డుల విషయంలోనూ తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయధీర్ తిరుమల రావు లాంటి వారిని గుర్తించకపోవడం దారుణమని పేర్కొన్నారు. పద్మ అవార్డులపై ఈ వేదికగా అసంతృప్తిని కేంద్రానికి తెలియజేస్తున్నట్టు తెలిపారు. త్వరలోనే ప్రధానికి ఈ విషయంపై లేఖ రాయబోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతి కుమారి, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి. బాలకిష్టారెడ్డి, వర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి తో పాటు ప్రొఫెసర్లు, మేధావులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**యూనివర్సిటీల పునర్నిర్మాణం జరగాలి**

యూనివర్సిటీల పునర్నిర్మాణం జరగాలని, మన కండ్ల ముందే వాటి ప్రతిష్ట దిగజారుతుంటే చూస్తూ ఊరుకుంటే ఈ సమాజానికి అన్యాయం చేసిన వాళ్లమవుతామని సీఎం రేవంత్ అన్నారు. అనుభవం కలిగిన అధ్యాపకుల సేవలను వినియోగించుకోవాలన్న ఆలోచన చేస్తున్నామని, వర్సిటీల్లో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సును 65 ఏండ్లకు పెంచాలనే ఆలోచన ఉందన్నారు. వర్సిటీల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి అవసరమైన చర్యలు చేపట్టాలని వీసీలను ఆదేశించినట్టు తెలిపారు. పదేండ్లకు అవసరమైన ప్రణాళికలను వీసీలు సిద్ధం చేస్తే.. వాటిని అమలు చేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. దేశానికి పీవీ నర్సింహారావు, జైపాల్ రెడ్డి లాంటి వారిని అందించిన ఘనత యూనివర్సిటీల దేనని తెలిపారు. రంగుల గోడలు.. అద్దాల మేడలు అభివృద్ధి కాదని బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పారని అన్నారు.

ఈనాడు

# రాష్ట్రాల వర్సిటీలపై కేంద్రం ఆధిపత్యమా!

## • డాక్టర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఈనాడు, హైదరాబాద్ - జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: "రాష్ట్రాల పరిధిలోని విశ్వవిద్యాలయాల మార్గదర్శకాల్లో మార్పులు చేస్తామంటూ యూజీసీ రాష్ట్రాలకు ప్రతిపాదనలు పంపింది. వీటి ప్రకారం వీసీలను నియమించే అధికారాలు కేంద్ర ప్రభుత్వానికి దఖలు పడుతాయి. ఇది రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధం. యూజీసీ నిబంధనల ముసుగులో వర్సిటీలపై ఆధిపత్యం కోసం కేంద్రం ఇదంతా చేస్తోంది. ఈ ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని ప్రధాని మోదీని కోరుతున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో ఆదివారం జరిగిన అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ.. "విశ్వవిద్యాలయాలపై కేంద్రం ఆధిపత్యాన్ని నిరూపించుకోవడం వెనుక బలమైన కుట్ర ఉంది. ఇది మనపై జరుగుతున్న సాంస్కృతిక దాడి. రాజ్యాంగాన్ని రచించినప్పుడే డాక్టర్ అంబేడ్కర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అంశాలను స్పష్టంగా విభజించారు. ప్రస్తుత పరిణామాలు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. విశ్వవిద్యాలయాలంటే సమాజంలో సమస్యలను పరిష్కరించే వేదికలు.. మాజీ ప్రధాని పీవీ, కేంద్ర మాజీమంత్రి జైపాల్‌రెడ్డి వంటి ఉత్తమ పార్లమెంటేరియన్లు విశ్వవిద్యాలయాలనుంచే వచ్చారు. యూజీసీ ప్రతిపాదనలతో వీసీలను కేంద్రమే నియమించనుంది. దిల్లీలో ఉన్నవారికి తెలంగాణ ప్రజల బాగోగులు, సంస్కృతి ఏంతెలుస్తాయి? వర్సిటీల్లో రాష్ట్ర ప్రభుత్వాల పాత్రను ఈ ప్రతిపాదనలు నామమాత్రం చేసేలాఉన్నాయి. వీటివల్ల ఏర్పడే అనర్థాలపై కేరళ, తమిళనాడు, కర్ణాటక ముఖ్యమంత్రులతో చర్చించాం. ఏపీ సీఎం చంద్రబాబుతోనూ మాట్లాడనున్నాం. యూజీసీయే నియామకాలు చేస్తుంటే చేతులుకట్టుకుని కూర్చోం. మా హక్కులను, సిద్ధాంతాలను వదులుకోం. వర్సిటీలపై కేంద్రం దండయాత్రలు చేస్తే కొట్లాడతాం. కేంద్రం చేతుల్లోకి వర్సిటీలు వెళితే.. అవి కొందరి విషప్రచార వేదికలుగా మారుతాయి. కేంద్రం ఇలా అన్ని అధికారాలను గుంజుకుంటే.. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సేవలందించి పన్నులు వసూలు చేసుకునే స్థానికసంస్థల్లా మారే అవకాశాలున్నాయి. మేధావులు, విద్యార్థులు కేంద్రం తీరును నిరసించాలి. సదస్సులు నిర్వహించాలి.

### ఆచార్యుల పదవీ విరమణ వయసు పెంపు..!

డాక్టర్ అంబేడ్కర్ చెప్పినట్టు విశ్వవిద్యాలయాలంటే చైతన్యాన్ని నింపే వేదికలని నిరూపించనున్నాం. వందేళ్లకుపైగా చరిత్ర ఉన్న ఓయూలో తొలిసారిగా ఒక దళిత సామాజికవర్గానికి చెందిన ఆచార్యుడిని వీసీగా నియమించాం. 20ఏళ్లుగా రాష్ట్రంలో వర్సిటీలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఉత్తమ జాతిరత్నాలను, పార్లమెంటేరియన్లను అందించిన విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠ దిగజారిపోతోంటే చూస్తూ ఊరుకోం. విశ్వవిద్యాలయాలు వేదికగా, విద్యార్థులే కథానాయకులుగా ముందుకు నడిస్తేనే తెలంగాణ సాకారమైంది. వర్సిటీల్లో ఆచార్యుల పదవీ విరమణ వయసును 60 నుంచి 65 ఏళ్లకు పెంచాలనుకుంటున్నాం. ఖాళీ పోస్టుల భర్తీకి వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాం. రాజకీయ నాయకులు వ్యాపారాల నుంచి కాదు.. విశ్వవిద్యాలయాల నుంచి రావాలి. వర్సిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వర్తింపజేస్తాం. అదనంగా నిధులిస్తాం.

### పద్మ పురస్కారాల్లో వివక్ష

కేంద్రం ప్రకటించిన పద్మ పురస్కారాల్లో తెలంగాణపై వివక్ష స్పష్టంగా కనిపించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, జయధీర్ తిరుమలరావు, గోరటి వెంకన్నల్లో ఒక్కరికీ అవార్డు ప్రకటించకపోవడం నిరాశ కలిగించింది. ఏపీకి ఐదు అవార్డులిచ్చారు.. తెలంగాణకు నాలుగైనా ఇస్తారని ఆశించాం. దీనిపై ప్రధానికి లేఖ రాయనున్నాం. మందకృష్ణ మాదిగకు పద్మ పురస్కారం లభించినందుకు సంతోషంగా ఉంది" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతికుమారి, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, అంబేడ్కర్ వర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ ఎల్వీకే రెడ్డి, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, ప్రొఫెసర్ రాంరెడ్డి సతీమణి ప్రమీలా రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, అంబేడ్కర్ వర్సిటీ వీసీ చక్రపాణి, మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతికుమారి తదితరులు

సోమవారం । 27 । జనవరి । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# ఆన్‌లైన్‌లోనే యాజమాన్య కోటా భర్తీ!

**బి, సీ కేటగిరీ ఫీజులపై తర్జన భర్జన**


- త్వరలో ప్రభుత్వానికి మండలి నివేదిక
- ఈ ప్రతిపాదనకు ప్రైవేటు కాలేజీలు ససేమిరా..
- కోరిన ఫీజు తీసుకునే వెసులుబాటుపై ఒత్తిడి
- మరో వారంలో కాలేజీల తనిఖీలకు కార్యాచరణ

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ సీట్ల భర్తీపై ఈసారి కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. యాజమాన్య కోటా సీట్లను ఆన్‌లైన్ విధానంలో భర్తీ చేయాలని భావిస్తోంది. దీనిపై త్వరలో కార్యాచరణ వెలువడనుంది. ఇప్పటికే ఈ విధానంపై ఉన్నత విద్యా మండలి నివేదిక రూపొందించింది. దీనిని త్వరలో ప్రభుత్వానికి అందించనుంది. బీ, సీ కేటగిరీ సీట్ల ఫీజును నిర్ణయించే అధికారం ఫీజులు, నియంత్రణ కమిటీకి అప్పగించాలని నివేదికలో పేర్కొంది. సీ కేటగిరీ ఫీజుల విషయంలో పెద్దగా అభ్యంతరాలు లేకున్నా, బీ కేటగిరీ సీట్ల ఫీజుల విషయంలోనే తర్జన భర్జన కొనసాగుతోంది. మరోవైపు ఈ తరహా నియంత్రణపై ప్రైవేటు కాలేజీలు విముఖంగా ఉన్నాయి. తమ ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఎఫ్ఆర్‌సీ, ప్రభుత్వాన్ని కోరాయి.

**నియంత్రణ ఎలా?**

రాష్ట్రంలో దాదాపు 1.32 లక్షల ఇంజనీరింగ్ సీట్లున్నాయి. ఇందులో 70 శాతం కన్వీనర్ కోటా కింద భర్తీ చేస్తారు. మిగిలిన 30 శాతంలో 15 శాతం బీ కేటగిరీ కింద, 15 శాతం సీ కేటగిరీ కింద భర్తీ చేస్తారు. ఇప్పటివరకు బీ, సీ కేటగిరీ సీట్ల భర్తీ అధికారం కాలేజీలకే ఉంది. బీ కేటగిరీ సీట్లను జేఈఈ, ఈఏపీసెట్, ఇంటర్ మార్కుల మెరిట్ ఆధారంగానే భర్తీ చేయాలి. ఎఫ్ఆర్‌సీ నిర్ణయించిన

మిగతా 3వ పేజీలో ▶




**ఆన్‌లైన్ విధానమే మంచిది**

యాజమాన్య కోటా సీట్ల భర్తీని ఆన్‌లైన్‌లో చేపడితేనే సమస్యలు రాకుండా ఉంటాయి. దీనిపై ఇప్పటికే కసరత్తు పూర్తయింది. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా ముందుకెళ్తాం.

-ప్రొ. బాలకిష్టారెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్



# ఆన్‌లైన్‌లోనే యాజమాన్య కోటా భర్తీ

▶ మొదటి పేజీ తరువాయి

ఫీజులే తీసుకోవాలి. వీటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదు. కానీ చాలా కాలేజీలు బీ కేటగిరీ సీట్ల భర్తీలో నిబంధనలు పాటించడం లేదు. అధిక ఫీజు చెల్లించినవారికే సీట్లు ఇస్తున్నట్లు ఫిర్యాదులున్నాయి. రాష్ట్రంలో 58 శాతం సీట్లు కంప్యూటర్ సైన్స్ బ్రాంచీల్లోనే ఉండటంతో, ఈ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఒక్కో సీటుకు రూ.6 నుంచి రూ.18 లక్షల వరకు అనధికారికంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. దీన్ని నియంత్రించాలని ప్రభుత్వం ఉన్నత విద్యా మండలి నేతృత్వంలో కమిటీ వేసింది. ఆన్‌లైన్ విధానంలో ఈ సీట్ల భర్తీని చేపట్టాలని ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఆ కమిటీ నిర్ణయించింది. సీ కేటగిరీ సీట్లను ప్రవాస భారతీయుల పిల్లలకు ఇస్తారు. ఈ కేటగిరీలో విద్యార్థులు లేకపోతే కాలేజీలు ఇష్టానుసారం అమ్ముకుంటున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ రెండు కేటగిరీలపై నియంత్రణ ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

**కాలేజీల తనిఖీలకు రంగం సిద్ధం**

ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇచ్చే ప్రక్రియ వచ్చే వారం మొదలవ్వబోతోంది. వివిధ బ్రాంచీలకు తగ్గట్టు మౌలిక వసతులు ఉన్నాయా? అధ్యాపకులు ఏమేర ఉన్నారనే అంశాలను పరిశీలిస్తారు. ఇవన్నీ సక్రమంగా ఉంటేనే ఈసారి అఫిలియేషన్ ఇస్తామని విశ్వవిద్యాలయాల వీసీలు చెబుతున్నారు. ముఖ్యంగా సీఎస్‌సీ, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి కోర్సుల విషయంలో ప్రత్యేకంగా తనిఖీలు చేయాలని నిర్ణయించారు. జేఎన్‌టీయూహెచ్ పరిధిలో ముగ్గురు నిపుణుల చొప్పున ఒక్కో తనిఖీ కమిటీ వేసి కాలేజీల్లో వసతులు పరిశీలించనున్నారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఫలితాలు వచ్చేలోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు.



**తెలంగాణాకు వరుసగా అన్యాయమే!**

"తెలంగాణకు ప్రధాని మోడీ మరో అన్యాయం చేశారు. పద్మ భూషణ్, పద్మ శ్రీ అవార్డుల కోసం తెలంగాణ సమాజానికి ప్రతీకలైన గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరటి వెంకన్న, జయధీర్ తిరుమలరావుల పేర్లను రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదన చేశాం. ఇందులో ఏ ఒక్క పేరు కూడా కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదు. ఇది మాకు కొద్దిగా బాధ కలిగించింది. మిత్రుడు మందకృష్ణ మాదిగకు పద్మ శ్రీ పురస్కారం ప్రకటించినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. పక్క రాష్ట్రంలో (ఆంధ్రప్రదేశ్‌లో) ఐదు పద్మ పురస్కారాలు ఇచ్చినప్పుడు.. కనీసం మనకు ఒకటి తక్కువ చేసి నాలుగు ఇచ్చిన మన పెద్దలకు గౌరవం దక్కేది. నేను త్వరలోనే ప్రధానికి లేఖ రాస్తాను. కేంద్రం ఈ విధంగా వివక్ష చూపించినప్పుడు ఎక్కడో ఒక చోట నిరసన తెలుపాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యయుతంగా నిరసన ఉంటుంది.. ఈ వేదిక మీద నుంచి మా అసంతృప్తిని కేంద్రానికి తెలియజేస్తున్నాం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. త్వరలోనే అన్ని వర్సిటీల్లో పూర్తిస్థాయి నియామకాలు చేపడతామన్నారు. అలాగే ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసును 60 నుంచి 65 ఏళ్ళకు పెంచే దిశగా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి అన్నారు.

# యూజీసీ పేరుతో కేంద్రం దండయాత్ర!

- రాష్ట్రాల హక్కులను హరించే కుట్ర
- నిబంధనల పేరుతో పెత్తనం
- రాష్ట్రాల సంస్కృతిపై దాడి
- ఆ కుట్రలను తిప్పికొడతాం
- అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో:** యూజీసీ నిబంధనల మార్పు పేరుతో రాష్ట్రాలపై సాంస్కృతిక దాడికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. క్రమక్రమంగా రాష్ట్రాల హక్కులను హరించేందుకు ప్రధాని నరేంద్రమోడీ కుట్ర చేస్తున్నారని, సమాజాన్ని చీల్చేందుకు వ్యూహాలు రచిస్తున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యూనివర్సిటీలపై రాష్ట్ర ప్రభు త్వానికి ఉన్న హక్కులను కాలరాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదే జరిగితే పొరుగు రాష్ట్రాల సీఎంలతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. వీటిని ఎలాగైనా అడ్డుకోవాల్సిందేనని మేధావి వర్గాలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యూనివర్సిటీలు పునరావాస కేంద్రాలు కాకూడదని వ్యాఖ్యానించారు. సమాజానికి జాతిరత్నాలను అందించే బాధ్యత మీదేనంటూ వైస్ ఛాన్సలర్లకు సూచించారు. పదేళ్ళ పాటు రాష్ట్రాన్ని మేమే పాలిస్తాం.. ప్రణాళికలు సిద్ధం చేయండి.. అమలు చేసే బాధ్యత తనదేనని ప్రొఫెసర్లు, మేధావి వర్గాలకు సీఎం పిలుపునిచ్చారు.

## వర్సిటీలపై పెత్తనం సరికాదు

రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకాన్ని కూడా యూజీసీ ద్వారా చేపట్టే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని వర్సిటీలపై కేంద్రం పెత్తనం చేసే ప్రయత్నం ఏమాత్రం మంచిది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ వర్సిటీల స్వయం ప్రతిపత్తిని హరించాలని కేంద్రం పన్నుతున్న కుట్రేనని, దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అదే విధంగా పద్మ అవార్డులలోనూ తెలంగాణపై వివక్ష చూపిందని అన్నారు. ఇలాంటి విధానాలపై పొరుగు రాష్ట్రాలతో కలసి పోరాడతానని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు నియమించే వైస్ చానల్సర్‌లను.. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ నుంచి నియమించేలా సవరణలు చేస్తామని అంటున్నారు. ఢిల్లీలో ఉండే వాళ్లకు తెలంగాణ ప్రజల ఆలోచన, జీవన విధానం ఏ రకంగా తెలుస్తుంది. యూనివర్సిటీలపై ఆధిపత్యం చెలాయించాలనే ఆలోచన వెనుక సాంస్కృతిక దాడి, కుట్ర ఉంది. ఈ కుట్రపై మేధావులు ఆలోచన చేయాలి. ఇందుకు సంబంధించి ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో తాను కో ఆర్డినేట్ చేశాను. త్వరలోనే ఏపీ ముఖ్యమంత్రితో కూడా మాట్లాడతాను. అంతా కలిసి కుట్రలను భగ్నం చేస్తాం" అని సీఎం రేవంత్ వెల్లడించారు. "ఈ విషయంలో మనం చేతులు కట్టుకుని కూర్చొంటే సాంస్కృతిక దాడి జరగబోతుంది. ఇది సమాజానికి చీల్చేందుకు అవకాశం కల్పిస్తుంది. ప్రధాని మోడీ యూజీసీ నిబంధనలు మార్చాలని చేస్తున్న ప్రయత్నాలను రాజ్యాంగంపై దాడిగానే మేము చూస్తాం. మా మీద దండయాత్ర చేయాలనే ప్రయత్నం జరుగుతున్నది. దీనిపై సమష్టిగా కొట్లాడుతాం. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి మంచిది కాదని ప్రధానమంత్రికి రిక్వెస్ట్ చేస్తున్నాం" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఓపెన్ డిగ్రీ విద్యార్థులకు గుడ్‌న్యూస్

యూనివర్సిటీల్లో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి అవసరమైన చర్యలు చేపట్టాలని ఇప్పటికే వీసీలను ఆదేశించామని సీఎం పేర్కొన్నారు. యూనివర్సిటీ వీసీ విజ్ఞప్తిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని, ఫీజు రియింబర్స్‌మెంట్ విషయంలో సానుకూల నిర్ణయాలన్ని త్వరలోనే వెల్లడిస్తామని భరోసా ఇచ్చారు. ఇకపై అన్ని రెగ్యులర్ కాలేజీల పద్ధతిలోనే అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం అమలయితే ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో విద్యార్థులు ఓపెన్ డిగ్రీలు, పీజీలు పూర్తి చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

TUESDAY 28 JANUARY 2025 | THE HANS INDIA | HYDERABAD




# TGCHE Chairman lauds ASEZ Save the Earth initiative

HANS NEWS SERVICE
HYDERABAD

THE Chairman of the Telangana Council of Higher Education (TGCHE), Professor V Balakista Reddy, emphasised that one of the major challenges faced by society is the conservation and protection of the environment. He stated that these issues are even more pressing than socio-economic and political concerns.

Professor Reddy participated in the 'Save the Earth' initiative organized by ASEZ (A to Z Save the Earth), which operates in 175 countries globally. The event took place at Sanjeevayya Park in Hyderabad. He remarked, "Protecting our planet is crucial for the sustainability of future generations."

The event, which began in the morning, saw the enthusiastic participation of nearly 200 ASEZ members. They engaged in an extensive cleanliness drive around the park and its surrounding areas, including the nearby lake. The Chairman commended ASEZ for its commitment to environmental causes, stating, "The efforts of ASEZ in organising such an impactful initiative are commendable. Initiatives like these raise awareness and inspire positive change in our communities. It is a proud moment to see our youth actively involved in preserving the environment and contributing to a cleaner and greener future."

THE HINDU
Tuesday, January 28, 2025
HYDERABAD
Hyderabad

# TGCHE opposes UGC Draft Regulations, says it 'derails autonomy of universities'

The Hindu Bureau
HYDERABAD

The Telangana Council of Higher Education (TGCHE) has formed a committee to scrutinise and suggest the government on the contents of the Draft UGC Regulations, 2025, which are preliminarily understood by the government as 'usurping State rights and an attack on the Constitution'.

TGCHE chairman V. Balakishta Reddy said, "The Centre is promoting the draft with three goals – increasing transparency, improving quality in higher education institutions and for alignment with National Education Policy. But this wholly undermines the autonomy of universities and the Centre-State relations."

Addressing the press, Mr. Reddy along with his core team, disclosed the objections in the Draft. Its full report will be submitted to the government soon. According to the Telangana Council of Higher Education officials, the Draft UGC (Minimum Qualifications for Appointment and Promotion of Teachers and Academic Staff in Universities and Colleges and measures for the Maintenance of Standards in Higher Education) Regulations 2025, with respect to the State government, has three major problems – recruitment, promotions and the appointment of the Vice Chancellor.

"There is increased centralisation of roles and scope for backdoor entry. There is no role of the State government in appointment of the Vice Chancellor. While an academician with at least 10 years as a professor at a university can become a VC, the Draft allows any individual from industry, public policy and administration, and not necessarily academics, to become a VC," the officials said, explaining more features like publications, appointments and promotions.

TGCHE Vice Chairman E. Purushotam, expressing his strong opposition, went ahead and called out student unions, university students, officials and representatives to protest against the Draft.

Minister of Education Dharmendra Pradhan released the Draft Regulations on January 6 and objections can be registered by the State till February 6.

Meanwhile, the Karnataka government has decided to conduct a conclave with Ministers of Higher Education of all opposing States on February 5 and a joint resolution opposing the Draft will be passed.

DECCAN CHRONICLE | HYDERABAD | TUESDAY | 28 JANUARY 2025

# TG slams new UGC orders, demands varsities' autonomy

MRITTIKA BANERJEE | DC
HYDERABAD, JAN. 27

Chairman of the Telangana State Council of Higher Education Balakista Reddy on Monday expressed concerns at the 25 regulations of the University Grants Commission's (UGC).

These have been criticised by Telangana, Kerala, and Tamil Nadu. He said that these rules, in their current form, appear to reduce the autonomy of universities and weaken the role of state governments in higher education.

"The Chief Ministers of Kerala and Tamil Nadu have already voiced their objections, while stressing the need to safeguard a university's independence and upholding federal principles. Chief Minister A. Revanth Reddy shares these concerns and is engaging with other states to form a collective approach," Reddy said at a press conference here.

One of the main issues that was discussed was the appointment of vice-chancellors. Reddy explained that the current system gives governors, who are nominated by the Centre, almost complete authority in these decisions and leaves states with little involvement.

"Governors, being political appointees, should not have absolute control over decisions that impact the future of universities. A better balance needs to be struck between the roles of governors, the judiciary, and state governments," he said.

Reddy cited the example of Nalsar University about the extent academic freedom can achieve. "Nalsar operates independently, follows the Bar Council syllabus, and avoids political interference. It shows how autonomy allows institutions to flourish. Unfortunately, the new regulations seem to take away the state's voice in such matters," he said.

He also addressed the National Education Policy (NEP), which has been another area of contention.

While the policy brings some changes that could improve transparency and benefit students, Reddy noted that certain provisions appear to overstep into areas that should remain under state control.

He added that Telangana, along with Kerala and Tamil Nadu, had submitted detailed reports and written objections to the UGC.

These documents call for protecting the independence of academic institutions and minimising political interference.

Reddy opined that changes aimed at improving education are welcome, but they should not come at the cost of state control or the autonomy of universities.

నమస్తే తెలంగాణ | హైదరాబాద్, మంగళవారం 28 జనవరి 2025

# రూపాయి ఇవ్వరు.. మీ పెత్తనమేంది?

- యూజీసీ తీరును వ్యతిరేకిస్తున్నాం
- వర్సిటీల అటానమీని దెబ్బతీస్తే ఊరుకోం
- ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి



హైదరాబాద్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ యూనివర్సిటీలకు రూపాయి ఇవ్వకుండా రెగ్యులేషన్స్ పేరిట పెత్తనం చెలాయించడమేంటని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)ని ప్రశ్నించారు. మాసాబ్ ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్యాకల్టీ, వీసీల నియామకంపై యూజీసీ విడుదల చేసిన డ్రాఫ్ట్ మార్గదర్శకాలతో వర్సిటీల స్వతంత్రత (అటానమీ) దెబ్బతింటుందని తెలిపారు. యూజీసీ తీరును వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించారు. ఈ మార్గదర్శకాలు ప్రైవేటైజేషన్‌ను ప్రోత్సహిస్తున్నాయని, వీసీల నియామకాలు పూర్తిగా కేంద్రం చేతుల్లోకి వెళ్తాయని, బ్యూరోక్రాట్స్‌ను వీసీలుగా నియమించాలనుకోవడం సరికాదని పేర్కొన్నారు. యూజీసీ తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని, రాష్ట్ర వర్సిటీలను దెబ్బతీసేలా కేంద్రం నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. ఈ మార్గదర్శకాలతో జరిగే నష్టంపై ఓ నివేదికను తయారుచేసేందుకు కమిటీ వేశామని, ఈ నివేదిక రాగానే రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని చెప్పారు. యూజీసీ మార్గదర్శకాలను కేరళ సహా పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని, త్వరలోనే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి యూజీసీకి లేఖరాస్తారని వెల్లడించారు. యూజీసీ తీరుపై, మార్గదర్శకాలపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ లేఖలు రాయాలని వర్సిటీలను ఆయన కోరారు. ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మన్లు ప్రొఫెసర్ ఎస్కే మహమూద్, ఇటికాల పురుషోత్తం, మండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశ్ పాల్గొన్నారు.

THE NEW INDIAN EXPRESS | TELAN

HYDERABAD TUESDAY 28.

# TGCHE opposes UGC's latest draft regulations

AARTI KASHYAP @ Hyderabad

TELANGANA Council of Higher Education (TGCHE) on Monday criticised the latest draft of the UGC (Minimum Qualifications for Appointment & Promotion of Teachers and Academic Staff in Universities and Colleges and Measures for the Maintenance of Standards in Higher Education) Regulations, 2025, which was released by the Centre on January 6.

TGCHE chairman V Balakista Reddy said the draft was a dilution to the academic standards in the high education institutions as he also opposed the procedure of appointment of vice chancellors to the universities.

As per the existing regulations, a vice-chancellor is appointed only from an academic background with a minimum experience of 10 years as a professor, but the new UGC draft proposes that professionals apart from the academics, such as industry experts or from public administration or public policy with more than 10 years of experience can also be considered for the post of the VC.

He said that going by the new draft, the state would have no role in appointing the VCs and was subjected to serious objection.

The chairman pointed out that the new draft does not specify the standards for research publications but only mentions peer reviews and that the frequent changes in norms by the UGC were leading to confusion in the higher institutions. He further informed that a committee was formed to review the draft and a report will be submitted to the government.

Respoding to a question by *TNIE* on increasing plagiarism, Balakista said, " We are facing a big challenge in academics due to technological tools, as students would like to opt for easier means to work on their academic projects or curricular activities. But we would like to urge the students to go back to the textbooks and work sincerely to gain subject knowledge instead of looking for an easy workaround."

ఆంధ్రప్రభ మంగళవారం 28-1-2025

# యూజీసీ గైడ్‌లైన్స్‌ను వ్యతిరేకిస్తున్నాం

**• వీసీల నియామకంలో మరింత పారదర్శక విధానం అవసరం • పర్యవేక్షణ, విధివిధానాల అధ్యయనానికి కమిటీ • త్వరలో ప్రభుత్వానికి నివేదిక • ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి**




**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వానికి అధీనంలో ఉన్న వైస్ ఛాన్స్‌లర్ల నియామక విధానాన్ని మార్చాలన్న కేంద్ర ప్రభుత్వం సరైనది కాదని, తాజాగా యూజీసీ రూపొందించిన గైడ్‌లైన్స్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి తెలిపారు. వీసీల నియామకంలో యూజీసీ గైడ్‌లైన్స్‌పై సోమవారం వివిధ విభాగాల అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. యూజీసీ గైడ్‌లైన్స్ ఉన్నత విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసేవిగా ఉన్నాయన్నారు. వీసీలుగా బ్యూరోక్రాట్స్‌ను నియమించాలనుకోవడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. యూజీసీ గైడ్‌లైన్స్.. ప్రైవేటైజేషన్‌ను ప్రోత్సహించేలా ఉన్నాయని విమర్శించారు. ''యూజీసీ గైడ్‌లైన్స్ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయి. రాష్ట్ర యూనివర్సిటీలను దెబ్బతీసేలా కేంద్రం నిర్ణయాలున్నాయి. వర్సిటీలు స్వతంత్రంగా ఉండాలి. ఈ అంశంపై మేం ఒక కమిటీ వేసుకున్నాం. కమిటీ ఇచ్చే రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తాం. వర్సిటీల్లో ఖాళీల భర్తీపై త్వరలోనే ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం" అని బాలకృష్ణారెడ్డి తెలిపారు. రాష్ట్రాల పరిధిలోని విశ్వవిద్యాలయాల మార్గదర్శకాల్లో మార్పులు చేస్తామంటూ యూజీసీ రాష్ట్రాలకు ప్రతిపాదనలు పంపిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ వివరాల ప్రకారం వీసీలను నియమించే అధికారాలు కేంద్ర ప్రభుత్వానికి సంక్రమిస్తాయని పేర్కొన్నారు. యూజీసీ మార్గదర్శకాలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని చెప్పారు. రాష్ట్రాల అధీనంలో నిర్వహించేయూనివర్సిటీలను దెబ్బతీసేలా కేంద్రం నిర్ణయాలున్నాయని విమర్శించారు. యూనివర్సిటీలు స్వతంత్రంగా ఉండాలన్న ఆయన.. ఈ అంశంపై ఓ కమిటీని వేసినట్లు తెలిపారు. కమిటీ ఇచ్చే నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఖాళీల భర్తీపై త్వరలో ప్రభుత్వ నివేదిక ఛైర్మన్ పేర్కొన్నారు. ''ప్రస్తుతం ఉన్నత విద్యాసంస్థల్లో ప్రొఫెసర్లుగా పదేళ్ల అనుభవం, పాలనా సామర్థ్యంతో పాటు విషయ పరిజ్ఞానం తదితర అర్హతలు ఉన్న వారిని వీసీలుగా నియమిస్తూ వస్తున్నారు.

నవతెలంగాణ మంగళవారం 28 జనవరి 2025

# యూజీసీ ప్రతిపాదనలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

## ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) రూపొందించిన ముసాయిదా ప్రతిపాదనలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీసీ నియామకాలతోపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు సంబంధించి యూజీసీ కొత్తగా రూపొందించిన ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు ఒక్క రూపాయి యూజీసీ ఇవ్వడం లేదన్నారు. కానీ మార్గదర్శకాల పేరుతో పెత్తనం చెలాయిస్తోందని విమర్శించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వీసీల నియామకంపై యూజీసీ ప్రతిపాదనలతో విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తి దెబ్బతింటుందని అన్నారు. ఈ ప్రతిపాదనలతో వీసీ నియామకం పూర్తిగా కేంద్రం చేతుల్లోకి పోతుందని విమర్శించారు. ఈ ప్రతిపాదనల వల్ల కలిగే నష్టంపై నివేదికను రూపొందించేందుకు నిపుణులతో కమిటీ వేశామని వివరించారు. ఆ నివేదిక రాగానే రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. యూజీసీ ప్రతిపాదనలను కేరళ, తమిళనాడు సహా పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున యూజీసీకి లేఖ రాస్తారని అన్నారు. యూజీసీ తీరుపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ కేంద్రానికి లేఖలు రాయాలంటూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు చెప్తామన్నారు. యూజీసీ ముసాయిదా ప్రతిపాదనలు అమల్లోకి వస్తే వర్సిటీల్లో వీసీల నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి అధికారం ఉండబోదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం ఎవరినైనా నియమించొచ్చనీ, ప్రొఫెసర్లు కూడా కానవసరం లేదని చెప్పారు. గ్రాడ్యుయేషన్, పీజీలో ఏ సబ్జెక్టు చదివినా నేషనల్ ఎలిజిబులిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించిన సబ్జెక్టుతో ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాధించే అవకాశముందనీ, ఇది సరైంది కాదని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన సబ్జెక్టుతో కూడిన బోధన అందబోదని ఆందోళన వ్యక్తం చేశారు. డిగ్రీలో సిలబస్ మార్పు కోసం ఇప్పటికే రెండు, మూడు సార్లు సమావేశాలను నిర్వహించామని వివరించారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి సిలబస్‌ను పూర్తి చేసి విశ్వవిద్యాలయాలకు పంపిస్తామని అన్నారు. పరిశ్రమలు, మార్కెట్ అవసరాలు, విద్యార్థులకు ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని సిలబస్‌ను రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం | హైదరాబాద్
28.01.2025
www.v6velugu.com

ప్రైవేటీకరణను ప్రోత్సహించేలా

# యూజీసీ గైడ్ లైన్స్

- వీసీల నియామకం కేంద్రం చేతిలోకి వెళ్తుంది: బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, వెలుగు:** యూజీసీ డ్రాఫ్ట్ గైడ్ లైన్స్... ప్రైవేటైజేషన్ ను ప్రోత్సహించేలా ఉందని ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి అన్నారు. వర్సిటీల్లో ఖాళీల భర్తీపై త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్ట్ ఇస్తామని, ఒకట్రెండు రోజుల్లో మిగిలిన వర్సిటీల వీసీల నియామకం ఉంటుందని తెలిపారు. సోమవారం మాసబ్ ట్యాంక్ లోని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. "యూజీసీ తీసుకొచ్చిన గైడ్ లైన్స్ తో వీసీల నియామకం కేంద్రం చేతుల్లోకి వెళ్లిపోతుంది. వీసీలుగా బ్యూరోక్రాట్స్ ను నియమించాలని అనుకోవడం కరెక్ట్ కాదు. వర్సిటీలు ఇండిపెండెంట్ గా ఉండాలి. యూజీసీ డ్రాఫ్ట్ గైడ్ లైన్స్ పై కమిటీ వేస్తున్నాం. అది ఇచ్చే రిపోర్ట్ పై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటది. తన అభిప్రాయాన్ని కేంద్రానికి పంపిస్తది. అయితే, మేం యూజీసీ గైడ్ లైన్స్ ను పూర్తిగా వ్యతిరేకించడం లేదు"అని బాలకిష్టారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అటానమీకి భంగం కలగకూడదని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి యూజీ కోర్సుల్లో కొత్త సిలబస్ ప్రవేశపెడతామన్నారు.

# ప్రైవేటు వర్సిటీలను ప్రోత్సహించేలా ఉన్నాయ్

## యూజీసీ మార్గదర్శకాలపై ఉన్నత విద్యా మండలి నివేదిక

హైదరాబాద్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయాల్లో సంస్కరణల కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) రూపొందించిన కొత్త మార్గదర్శకాలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి చెప్పారు. ఈ మార్గదర్శకాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఈ విధానం ప్రైవేట్ వర్సిటీలను ప్రోత్సహించేలా ఉందన్నారు. వీసీలుగా ఉన్నతాధికారులను నియమించే విధంగా ఈ చర్యలు ఉన్నాయని స్పష్టం చేశారు. యూనివర్సిటీల్లో వీసీల నియామకం, ప్రొఫెసర్ల నియామకాల్లో పలు మార్పులను తీసుకొస్తూ యూజీసీ కొత్త మార్గదర్శకాల ముసాయిదాను రూపొందించిన విషయం తెలిసిందే. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి ఈ అంశంపై స్పందించారు. యూజీసీ ప్రతిపాదించిన మార్గదర్శకాలపై అధ్యయనానికి కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమిటీ గుర్తించిన అంశాల ఆధారంగా ప్రభుత్వానికి ప్రత్యేక నివేదికను సమర్పించామని ఆయన చెప్పారు. ఈ మార్గదర్శకాలను వ్యతిరేకిస్తున్నట్లు నివేదికలోనూ పేర్కొన్నామన్నారు. ఈ మార్గదర్శకాలు అమల్లోకి వస్తే.. రాష్ట్రంలోని ప్రభుత్వ వర్సిటీలు దెబ్బతింటాయన్నారు. యూజీసీ మార్గదర్శకాలను వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. కాగా, ఫిబ్రవరి 15లోపు రాష్ట్రంలోని అన్ని వర్సిటీల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు బాలకిష్టారెడ్డి చెప్పారు. వర్సిటీ నోడల్, సెక్టోరియల్ అధికారులతో సోమవారం వర్క్‌షాప్ నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రైవేట్, ప్రభుత్వ వర్సిటీలు ఈ డేటాబేస్‌లోకి రావాలని సూచించారు. దేశంలోని అన్ని వర్సిటీలు ఈ డేటాబేస్‌లోకి వస్తున్నాయని చెప్పారు.

మంగళవారం । 28 । జనవరి । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# యూజీసీ మార్గదర్శకాలు సరికాదు

## దీనిపై లేఖ రాస్తాం: ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రాల్లోని వర్సిటీలను తమ గుప్పిట్లోకి తీసుకునేలా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) రూపొందించిన ముసాయిదా మార్గదర్శకాలను వ్యతిరేకిస్తున్నట్టు ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాలపై ఆధిపత్యం చెలాయించడం రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. యూజీసీ మార్గదర్శకాలను వ్యతిరేకిస్తూ లేఖ రాయబోతున్నామని తెలిపారు. యూజీసీ తీరుతో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందన్నారు. ఫెడరల్ వ్యవస్థలో ప్రతి రాష్ట్రానికి, యూనివర్సిటీకి స్వేచ్ఛ ఉండాలని తెలిపారు.

వార్త, హైదరాబాద్, మంగళవారం 28, జనవరి 2025

# యుజిసి మార్గదర్శకాలు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

## వాటిని వ్యతిరేకిస్తున్నాం: తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కొత్తగా ప్రతిపాదించిన వీసీ నియామకాలతో పాటు.. అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ఉన్నత విద్యామండలి వ్యతిరేకించింది. సమాఖ్య స్ఫూర్తికి భిన్నంగా యూజీసీ వ్యవహరిస్తోందని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. సోమవారం మాసాబ్‌ట్యాంక్ లోని కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి వైస్‌చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌తో కలిసి కలిసిన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ యూనివర్సిటీ లకు రూపాయి ఇవ్వరు కానీ రెగ్యులేషన్స్ పేరుతో పెత్తనం చెలాయించడమేంటనీ బాలకిష్టారెడ్డి యూజీసీని ప్రశ్నించారు. ఫ్యాకల్టీ, వైస్‌చాన్స్‌లర్ల నియామకంపై యూజీసీ విడుదల చేసిన డ్రాఫ్ట్ మార్గదర్శకాలతో వర్సిటీల స్వతంత్రత దెబ్బతిం టుందన్నారు. కొత్త మార్గదర్శకాలతో వీసీల నియాకమకం కేంద్రం చేతుల్లోకి వెళు తుంద న్నారు. ఈ మార్గదర్శకాలతో జరిగే నష్టంపై ఓ నివేదికను తయారుచేసేందుకు కమిటీ వేశామని, ఈ నివేదిక రాగానే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేస్తామన్నారు. యూజీసీ మార్గదర్శకాలను కేరళ, తమిళనాడు సహా పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని.. త్వరలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున యూజీసీకి లేఖరాస్తారని తెలిపారు. యూజీసీ తీరుపై, మార్గదర్శకాలపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ లేఖలు రాయాలని రాష్ట్రంలోని యూనివర్సిటీలకు చెబుతామన్నారు. యూజీసీ ప్రతిపాదించిన ముసాయిదా అమల్లోకి వస్తే వర్సిటీల్లో వీసీల నియామకాల్లో రాష్ట్రాలకు ఎలాంటి అధికారం ఉండదని, కేంద్రం ఎవరినైనా నియమించొచ్చని తెలిపారు. గ్రాడ్యుయేషన్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)లో అర్హత సాధించిన సబ్జెక్టుతో ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాధించే అవకాశం సరైంది కాదన్నారు. తద్వారా విద్యార్థులకు సరైన బోధన అందదన్నారు. డిగ్రీలో సిలబస్ మార్పు కోసం ఇప్పటికే రెండు మూడుసార్లు సమావేశాలను నిర్వహించామన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సిలబస్‌ను పూర్తి చేసి యూనివర్సిటీలకి పంపిస్తామన్నారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా.. ఉపాధి అవకాశాలు ఉండేలాగా సిలబస్‌ను రూపొందిస్తున్నట్టు ప్రొఫెసర్ బాలికిష్టా రెడ్డి తెలిపారు.

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • శు

# వర్సిటీ అధ్యాపకుల పదవీ విరమణ వయస్సు అయిదేళ్లు పెంపు

**ఇకపై 65 సంవత్సరాలు.. ఉత్తర్వుల జారీ**

హైదరాబాద్, జనవరి 30(ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయాల్లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి)పేస్కేల్ పొందుతున్న అధ్యాపకుల పదవీ విరమణ వయస్సును ప్రభుత్వం పెంచింది. ఇప్పటివరకు 60సంవత్సరాలకు రిటైర్మెంట్ అవుతుడగా.. దీనిని ఐదేళ్లు పొడిగించి 65కి పెంచింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా గురువారం ఉత్తర్వులు జారీచేశారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఇప్పటివరకు యునివర్సిటీల్లో కొత్త అధ్యాపకుల భర్తీ జరగలేదు. చివరిసారిగా ఉమ్మడి రాష్ట్రంలో 2013లో నియామకాలు జరిగాయి. ప్రతి ఏటా అధ్యాపకులు రిటైర్ అవుతుండటం, కొత్త భర్తీలు లేకపోవడంతో విశ్వవిద్యాలయాల్లో బోధనపై తీవ్ర ప్రభావం పడుతోంది. శుక్రవారం (జనవరి 31)తో పాటు పాటు రానున్న రెండు మూడు నెలల్లో పదవీ విరమణ పొందే అధ్యాపకుల సంఖ్య ఎక్కువగా ఉంది. కొత్తవారిని భర్తీ చేయడంలో జాప్యం జరుగుతుండటంతో ఇప్పుడున్న సీనియర్ అధ్యాపకుల సేవలను మరింతకాలం ఉపయోగించుకోవాలన్న లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

మన తెలంగాణ
శుక్రవారం 31, జనవరి 2025

# ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసు పెంపు

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో యూనివర్సిటీలలో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 65 ఏళ్లను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నత విద్యాశాఖ పరిధిలోని యుజిసి వేతన స్కేల్ పొందుతున్న అధ్యాపకులకే ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని ఉత్తర్తుల్లో పేర్కొన్నారు. 2013లో చివరగా వర్సిటీలలో నియామకాలు జరిగాయని, ఆ తర్వాత ఎంతో మంది అధ్యాపకులు రిటైర్ అయ్యారని, దాంతో ప్రొఫెసర్ల కొరతతో యూనివర్సిటీలలో రీసెర్చ్‌తోపాటు న్యాక్, ఎన్‌బిఎ,ఎన్‌ఆర్‌ఐఎఫ్, నేషనల్, ఇంటర్నేషనల్ అక్రిడియేషన్లు, ర్యాంకింగ్‌లు పొందడంలో ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది. ఆయా వర్సిటీల రిజిస్ట్రార్లు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నవతెలంగాణ

శుక్రవారం 31 జనవరి 2025

# యూనివర్సిటీ అధ్యాపకుల పదవీ విరమణ వయస్సు 65ఏండ్లకు పెంపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ఉన్నతవిద్య శాఖ పరిధిలోని విశ్వవిద్యాలయాల్లో పనిచేసే అధ్యాపకుల పదవీ విరమణ వయస్సు 65ఏండ్లకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈమేరకు ఉన్నతవిద్యా శాఖ కార్యదర్శి డా. యోగితా రాణా గురువారం ఉత్తర్వులు జారీచేశారు. వర్సిటీల్లో యుజిసి వేతనాలు పొందే అధ్యాపకులకు ఈ నిర్ణయంవర్తించనుంది. గత బీఆర్ఎస్ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 ఏండ్ల నుంచి 61 ఏండ్లకు పెంచిన విషయం తెలిసిందే.

ఆంధ్రప్రభ శుక్రవారం 31 - 1 - 2025

# వర్సిటీ అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయసు 65 ఏళ్లకు పెంపు

- యూజీసీ వేతనాలు పొందే రెగ్యులర్ అధ్యాపకులకే వర్తింపు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో :** తెలంగాణలోని విశ్వ విద్యాలయాల్లో పనిచేస్తోన్న అధ్యాపకుల పదవీ విరమణ వయసును 60 నుంచి 65 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యూజీసీ వేతనాలు పొందుతూ రెగ్యులర్‌గా పనిచేస్తున్న అధ్యాపకులకు మాత్రమే ఈ ఉత్తర్వులు అమలవుతాయని ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొంది. రాష్ట్రంలోని విశ్వ విద్యా లయాల్లో 2013వ సంవత్సరం తర్వాత అధ్యాపకుల నియామకాలు చేపట్టలేదని దీంతో రెండు వేలకు పైగా అధ్యాపకుల ఖాళీలున్నాయని పేర్కొంది. ప్రతీ ఏడాది అధ్యాపకులు ఉద్యోగ విరమణ చేయడంతో విశ్వవిద్యాలయాల్లో ఖాళీలు పెరిగి విద్యా ప్రమాణాలు అడుగంటి పోతున్నాయని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగ విరమణ వయసును పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్టు ఉత్తర్వులో పేర్కొంది. వర్సిటీల్లో అధ్యాపకుల ఖాళీలను భర్తీ చేయక పోవడంతో న్యాక్, ఎన్పీఎఫ్, ఎన్ఐఆర్ఎఫ్, నేషనల్ ఇంటర్నేషనల్ అక్రిడియేషన్స్ రావడం లేదని తద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులకు గండి పడుతోందని తెలిపింది. ఉద్యోగ విరమణ వయసు పెంపు కేవలం రాష్ట్రంలోని వర్సిటీల్లోపనిచేసే రెగ్యులర్ అధ్యాపకులకు మాత్రమే వర్తిస్తుందని విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా ఉత్తర్వులో పేర్కొన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయసు 65 సంవత్సరాలుండగా తాజాగా తెలంగాణలోని వర్సి టీల్లో పనిచేసే వారికి కూడా ఇదే వయసును పెంచుతూ ఉత్తర్వులిచ్చారు.

# విద్యా సంస్థల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత విద్యా సంస్థల్లో దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదనంగా, ఆయా వర్గాల విద్యార్థుల ప్రవేశాలకు గరిష్ట వయోపరిమితిలో 5 సంవత్సరాల మినహాయింపు అందజేశారు. దివ్యాంగుల హక్కుల చట్ట నిబంధనల ప్రకారం, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఈ ఉత్తర్వులను విడుదల చేశారు. దివ్యాంగులను మొత్తం ఐదు కేటగిరీలుగా విభజించి, ప్రతి వైకల్యానికి ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయనున్నారు. ఈ రిజర్వేషన్లు రొటేషన్ విధానంలో అమలవుతాయి. ఒక కేటగిరిలో అర్హులైన అభ్యర్థులు లేకుంటే, ఆ రిజర్వేషన్ తదుపరి కేటగిరి అభ్యర్థులకు కేటాయిస్తారు. దివ్యాంగ అభ్యర్థులు అందుబాటులో లేకపోతే, ఖాళీలను సంబంధిత రిజర్వుడ్ వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులతో మెరిట్ ఆధారంగా భర్తీ చేస్తారు.

## ప్రభుత్వం నిర్దేశించిన కేటగిరీలు..

- ఏ కేటగిరి - దృష్టిలోపం
- బీ కేటగిరి - వినికిడి లోపం, మూగ
- సీ కేటగిరి - అంగవైకల్యం
- డీ కేటగిరి - మానసిక వైకల్యం
- ఈ కేటగిరి - ఒకటికి మించిన వైకల్యాలు

శుక్రవారం । 31 । జనవరి । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# ప్రొఫెసర్ల రిటైర్‌మెంట్ @65

- పదవీ విరమణ వయోపరిమితి 60 నుంచి 65 ఏళ్లకు పెంపు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- త్వరలో రిటైర్ కానున్న 500 మంది కొనసాగింపు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ప్రొఫెసర్ల పదవీ విరమణ వయో పరిమితిని 60 నుంచి 65 ఏళ్లకు పెంచారు. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా గురువారం జీవో విడుదల చేశారు. ఈ నిర్ణయం వల్ల సమీప భవిష్యత్తులో రిటైర్ అవ్వాల్సిన 500 మంది వారివారి ఉద్యోగాల్లో కొనసాగనున్నారు. కాగా వయో పరిమితి పెంచడానికి గల కారణాలను జీవోలో స్పష్టం చేశారు. వర్సిటీల్లో 2013 నుంచి నియామకాలు చేపట్టలేదు. మరోవైపు చాలామంది అధ్యాపకులు రిటైర్ అయ్యారు. దీంతో వర్సిటీల్లో విద్యా ప్రమాణాలు పడిపోయాయి. న్యాక్, ఎన్‌బీఏ తదితర జాతీయ, అంతర్జాతీయ ర్యాంకుల్లో వెనుకబడ్డాయి. పరిశోధన ప్రమాణాలు కూడా కుంటుపడ్డాయి. ఈ పరిస్థితులపై ప్రభుత్వానికి ఇటీవల ఉన్నత విద్యా మండలి ఓ నివేదిక ఇచ్చింది. ఈ సందర్భంగా దేశంలోని అనేక యూనివర్సిటీల్లో పదవీ విరమణ వయసు 65 ఏళ్లు ఉందని పేర్కొంది. 22 ప్రధాన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని విశ్వ విద్యాలయాల్లో వయో పరిమితి వివరాలను ఈ నివేదికలో పొందుపరిచింది.

**పలు రాష్ట్రాల్లో 60 ఏళ్లకు పైనే..**

పశ్చిమ బెంగాల్, బిహార్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, పుదుచ్చేరి, ఢిల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రొఫెసర్ల రిటైర్‌మెంట్ వయసు 65 ఏళ్లుగా ఉందని మండలి తెలిపింది. కర్ణాటక, గుజరాత్, ఒడిశా, కేరళ, ఛత్తీస్‌గఢ్, గోవా, హరియాణా, జమ్మూకశ్మీర్, మిజోరంలో 62 ఏళ్లుగా ఉందని వివరించింది. అదే సమయంలో తెలంగాణ, తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాల్లో మాత్రం ప్రొఫెసర్ల రిటైర్‌మెంట్ వయసు 60 ఏళ్లుగానే ఉందని వివరించింది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 2,878 ప్రొఫెసర్ పోస్టులు ఉన్నాయి. కానీ 753 మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఏకంగా 2,125 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయితే 1,170 మంది ప్రొఫెసర్లు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు.

# ఆచార్యుల పదవీ విరమణ వయసు 65కి పెంపు

## • రాష్ట్ర సర్కారు ఉత్తర్వుల జారీ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఉన్నత విద్యాశాఖ పరిధిలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఆచార్యులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. వారి పదవీ విరమణ వయసును 60 నుంచి 65కి పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా గురువారం రాత్రి జీవో నం.3 జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొద్ది రోజుల క్రితం ఆచార్యుల పదవీ విరమణ వయసును 65కు పెంచాలన్న యోచన ఉందని ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై కిందటి నెలలోనే ప్రభుత్వానికి ప్రతిపాదన పంపిన రాష్ట్ర ఉన్నత విద్యామండలి.. సీఎం ప్రకటన నేపథ్యంలో మరోసారి పంపించింది. తెలంగాణ సహా మూడు రాష్ట్రాల్లో ఆచార్యుల పదవీ విరమణ వయసు 60గా ఉంది. వర్సిటీల్లో పని చేసే బోధనేతర సిబ్బంది పదవీ విరమణ వయసును మాత్రం గత ప్రభుత్వం 61 చేసింది. వైద్య కళాశాలల్లో ఆచార్యుల వయసును కూడా గత ప్రభుత్వం 65కు పెంచింది. రాష్ట్ర వర్సిటీల్లో మాత్రం 60గా ఉండటం ఏటేటా ఆచార్యుల ఖాళీలు భారీగా పెరుగుతుండటం... న్యాక్ గ్రేడ్, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో వర్సిటీలు వెనకబడే పరిస్థితి ఉండటంతో గత పదేళ్ల డిమాండ్‌పై సీఎం ప్రకటన చేశారు. దాని ప్రకారం కొద్ది రోజుల వ్యవధిలోనే జీవో జారీ చేయడంపై వర్సిటీ ఆచార్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం ఐదుగురు ఆచార్యులు పదవీ విరమణ పొందాల్సి ఉంది. తాజా ఉత్తర్వులతో వారు మరో ఐదేళ్లు ఉద్యోగాల్లో కొనసాగనున్నారు. వర్సిటీల్లో మొత్తం ఆచార్యుల మంజూరు పోస్టులు 2,878 కాగా 2,125 ఖాళీలు ఉన్నాయి.

CITY
DECCAN CHRONICLE | HYDERABAD | FRIDAY | 31 JANUARY 2025
deccanchronicle.com, facebook.com/deccannews, X.com/deccanchronicle

## Edu Council roots for extending service of experienced faculty

# Retirement age of university teachers increased to 65 years

RACHEL DAMMALA I DC
HYDERABAD, JAN. 30

The state government has enhanced the retirement age of university teachers from 60 to 65 years.

This move, contained in GO dated January 28, applies to regular teachers working in state universities under the higher education department who are entitled for University Grants Commission (UGC) pay scales.

The decision comes in response to concerns over an acute shortage of faculty, which has been affecting the quality of education, research output, and the ability of universities to secure key national and international accreditations.

According to the Telangana Council of Higher Education (TGCHE), the last major recruitment drive for university teachers took place in 2013. Since then, many faculty members have retired, leaving gaps in teaching and research.

The council argued that extending the service period of experienced faculty members would help maintain academic standards, ensure continuity in research, and support universities in retaining their National Assessment and Accreditation Council (NAAC) grading.

The policy aligns Telangana with the 2018 UGC regulations, which allow retirement at 65 for university teachers under UGC pay scales.

The Centre had previously recommended that states adopt these norms, and Telangana had already implemented the UGC revised pay scales 2016, for teaching staff through a government order in 2019.

University registrars across Telangana have been directed to implement the new retirement age with immediate effect.

■ Page 3: Retirement decision may delay hiring

## DECISION MAY DELAY HIRING

FROM PAGE 1

While this decision helps senior faculty to continue, it may delay fresh hiring. The government, however, seems to be banking on institutional stability and the retention of expertise to outweigh these concerns.

THE TIMES OF INDIA, HYDERABAD
FRIDAY, JANUARY 31, 2025

# New age limit for faculty on UGC pay scale

▶ From P1

The enhanced age of superannuation applies only to the teaching faculty who are drawing UGC scale of pay in the state universities of Telangana under the administrative control of the higher education department," the GO added.

The GO directed the registrars of all the state varsities to take necessary action.

The decision was based on the recommendations made by the Telangana Council of Higher Education (TGCHE) to retain the senior-most faculty for a few more years so that the quality of teaching, research, accreditations and rankings are not affected.

The council had informed the govt that varsities were even struggling to get NAAC/ NBA/ NRIF/ National/ International Accreditations and rankings in the absence of good faculty.

# Retirement age of regular faculty in T varsities raised to 65

TIMES NEWS NETWORK

**Hyderabad:** To address the problem of faculty shortage in state universities, the state govt on Thursday increased the retirement age of regular teachers from 60 to 65.

In the 12 state universities, there are over 2,800 sanctioned teaching posts. Of these, only about 750 are currently occupied by regular faculty who will now get the benefit of enhanced retirement age. The last recruitment in state universities was in 2013 in united Andhra Pradesh and none since Telangana came into existence.

"Govt, after careful examination of the matter, hereby enhances the age of superannuation of regular teachers working in the state universities of Telangana," the GO released by the higher education department said.

▶ Continued on P5

THE NEW INDIAN EXPRESS

TELANGANA

04 HYDERABAD

FRIDAY 31.01.2025

# Govt raises retirement age of varsity faculty

EXPRESS NEWS SERVICE @ Hyderabad

THE state government has raised the superannuation age of the regular faculty members in universities as well as in administrative control of the Higher Education department from 60 to 65 years.

A GO, dated January 28, was issued in this regard by the secretary of the Telangana Council of Higher Education (TGCHE) Yogita Rana. The GO stated that the age of superannuation of teachers who are drawing UGC scale of pay in state universities will be enhanced to 65 years.

The decision was taken considering the various challenges faced by the Higher Education department such as acute shortage of experienced faculty. The last recruitment was done in 2013.

The shortage has affected the quality of education in universities as well as getting NAAC/NBA/NRIF/national and international accreditations and rankings.

The TGCHE said that the decision to retain the senior-most faculties was also important to protect the quality of teaching, research and academic standards in the universities.

The order said that the enhanced age of superannuation will be applicable only to the teaching faculty drawing the UGC revised pay scale in 2016 in the state universities under the TGCHE administration.

THE HINDU

Telangana

Friday, January 31, 2025
HYDERABAD

# Teachers drawing UGC pay scales to retire at 65 years

The government has enhanced the retirement age of teachers working in the State Universities under the administrative control of Higher Education Department and drawing UGC pay scales, from 60 years to 65 years. The orders would come into effect from January 28, 2025, and benefit the professors who are set to retire at 60 years of age. The Telangana Council of Higher Education (TGCHE) has recommended the enhancement of the superannuation age from 60 years to 65 years stating that there was an acute shortage of teachers in the varsities and their absence would hit research work also the rankings of the University in the NAAC, NBA, NRIF, National and International Accreditations and Rankings. TGCHE Chairman Balakista Reddy said 18 states have already implemented the UGC suggestion in this regard.

వార్త, హైదరాబాద్, శుక్రవారం 31, జనవరి 2025

# 60 యేళ్లు దాటినా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను కొనసాగించండి

## వర్సిటీ రిజిస్ట్రార్లకు లేఖ రాసిన కళాశాల విద్యా కమిషనర్

**హైదరాబాద్,జనవరి 30,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లను 60 సంవత్సరాలు దాటినప్పటికీ కొనసాగించాలని పేర్కొంటూ కళాశాల విద్య కమిషనర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్లకు ఈ నెల 29న లేఖ రాశారు. రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో సుమారు 1100 మంది వరకు కాంట్రాక్ట్ విధానంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు కొనసాగుతున్నారు. వారిలో 60 సంవత్సరాలు నిండినప్పటికీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు యధావిధిగా కొనసాగించాలని పేర్కొంటూ కళశాళ విద్య కమిషనర్ ఈ నెల 29న లెటర్ నంబర్ 01-సీసీఈ అండ్ సీటీఈ-పేషీ-2025 పేరుతో ఓయూ, కేయూ, మహాత్మాగాంధీ, తెలంగాణ,పాలమూరు, శాతవాహన, తెలుగు యూనివర్సిటీ, జేఎన్టీయూ, జేఎన్ఏఎఫ్ఏయూ, డాక్టర్‌బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, ఆర్‌జీయుకేటీల రిజిస్ట్రార్లకు లేఖలు రాశారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి గతంలో రాసిన లేఖ ప్రతిని పేర్కొంటూ ఈ ఉత్తర్వులను జారీ చేశారు. అయితే కళాశాల విద్య కమిషనర్‌కి యూనివర్సిటీ రిజిస్ట్రార్లను ఆదేశించి అధికారం నిబంధనల ప్రకారం ఉండని యూనివర్సిటీల్లోని ప్రొఫెసర్లు చెబుతున్నారు. ఇటువంటి ఆర్డర్ ఇవ్వాల్సి వస్తే విద్యా శాఖ కార్యదర్శి, ముఖ్యకార్యదర్శి ఇవ్వాల్సి ఉంటుంది తప్ప.. కళాశాల విద్య కమిషనర్ ఇచ్చే అధికారం ఉండదని పేర్కొంటున్నారు. యూనివర్సిటీల్లో రెగ్యులర్ పోస్టులోలన పనిచేస్తున్న అసిస్టెంట్, నఅసోసియేట్ ప్రొఫెసర్లతో పాటు.. ప్రొఫెసర్లు తమకు 60 సంవత్సరాలు రిటైర్‌మెంట్ ప్రకటిస్తుండగా.. కాంట్రాక్ట్ విధానంలోని వారిని 60 సంవత్సరాలు నిండిన తరువాత కూడా కొనసాగించాలనడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాత్రం తమకు అనుకూలంగా 60యేళ్లు నిండాక కూడా కొనసాగించాలని కళాశాల విద్య కమిషనర్ వర్సిటీ రిజిస్ట్రార్లకు రాసిన లేఖపై హర్షం ప్రకటిస్తూ.. కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయస్సు 65 యేళ్లకు పెంపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి30:** విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్తను వినిపించింది. రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయో పరిమితిని 60 నుండి 65 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గురువారం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం యూనివిర్సటీల్లో పనిచేస్తూ యుజిసి స్కేల్ పొందుతున్న టీచింగ్ స్టాఫ్‌కు మాత్రమే ఈ నిబంధన అమలవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ప్రభుత్వానికి ప్రతిపాదన సమర్పించింది. రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా యూనివర్సిటీల్లో టీచింగ్ స్టాఫ్ నియామకాలు నిలిచిపోయాయి. దీంతో యూవనిర్సటీల్లో బోధన సిబ్బంది తీవ్ర కొరత ఉంది. ఈ నేపథ్యంలో క్లాసులు సజావుగా సాగడానికి వయో పరిమితి పెంపు తప్పనిసరిగా మారింది. ఉన్నత విద్యాశాఖ పరిధిలో పన్నెండు విశ్వవిద్యాలయాలు ఉన్నాయి.

వాటిలో 2,817 ప్రొఫెసర్ పోస్టులు మంజూరు కాగా, ప్రస్తుతం 757 మంది మాత్రమే పనిచేస్తున్నారు. 2,060 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రతి నెలా ఉస్మానియా, జేఎన్టీయుహెచ్, కాకతీయ విశ్వవిద్యాలయాలలో ఇద్దరు ముగ్గురు చొప్పున ప్రొఫెసర్లు పదవీ విరమణ పొందుతున్నారు. దీంతో ప్రొఫెసర్ల వయో పరిమితిని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.